


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## క్షమాపణ

**ముందుమాట:-**

బాల్యము నుండి నరుల హృదయము చెడ్డదని, మాట వినకపోవటం, తిరుగుబాటు చేయటం, వాడుక అని యెహొవా దేవుడు ఎరిగి బాల్యము నుండే స్తుతి జీవితం అలవాటు చేసుకోవాలని నడువవలసిన త్రోవను తల్లిదండ్రులు నేర్పించాలని వారి హృదయములో మూఢత్వమును పోగొట్టుటకు బెత్తముతో శిక్షించాలని వారికి భయభక్తులు నేర్వాలని తాతలకు, తండ్రులకు యెహొవా ఆజ్ఞ ఇచ్చియున్నాడు.

ఆజ్ఞాతి క్రమము పాపము **1యోహా 3:4** పాపము వలన వచ్చు జీతము మరణము **రోమా 6:23** మరణ శాపము నరకము అయితే దేవుడు క్షమించే దేవుడు గనుక మనము ఏలాగున క్షమించబడవచ్చో అవి సవివరముగా దేవుడు తెలియజేసియున్నాడు. జాగ్రత్తగా నేర్చుకొని పాటించి క్షమాపణ పొంది పరిశుద్ధ జీవితాన్ని అలవరుచుకొని పరలోకమనే స్వాస్థమును పొందుకుందాము.

దేవుడు మిమ్మును దీవించును గాక!

**దేవుడు మనుష్యులను క్షమించేవిధానము :-**

**1. ఆయన నామమును బట్టి క్షమించును:-**

**కీర్త 25:11** యెహొవా, నా పాపము బహు ఘోరమైనది నీ నామమును బట్టి దానిని క్షమింపుము.

**2. కృపను చూపుచు క్షమించును:-**

**నిర్గమ 34:7** ఆయన వేయి వేలమందికి కృపను చూపుచు, దోషమును అపరాధమును, పాపమును క్షమించునుగాని ఆయన ఏమాత్రమును దోషులను నిర్దోషులుగా ఎంచక మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించునని ప్రకటించెను.

**3. కృపాతిశయమును బట్టి క్షమించును:-**

**సంఖ్యా 14:19** ఐగుప్తులో నుండి వచ్చినది మొదలుకొని యిదివరకు నీవు ఈ ప్రజ దోషమును పరిహరించియున్నట్లు నీ కృపాతిశయమునుబట్టి ఈ ప్రజలదోషమును దయచేసి క్షమించుమని యెహొవాతో చెప్పగా

**4.యాజకుడు ప్రాయశ్చిత్తము చేయగా క్షమించును:-**

**లేవి 4:20**అతడు పాపపరిహారార్థబలియగు కోడెను చేసినట్లు దీనిని చేయవలెను;అట్లే దీనిని చేయవలెను. యాజకుడు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వారికి క్షమాపణ కలుగును.

**5. ప్రార్థన విని క్షమించును:-**

**2దిన 7:14** నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును.

**6. భయభక్తులను బట్టి క్షమించును:-**

**కీర్త 130:4** అయినను జనులు నీ యందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకును.

**7. దేవుని వైపు తిరిగిన యెడల బహుగా క్షమించును:-**

**యెష 55:7** భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులను మానవలెను. వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన వారి యందు జాలిపడును. వారు మన దేవుని వైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును.

**8. పాపక్షమాపణనిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తీస్మమును బట్టి క్షమించును:-**

**మార్కు 1:4** బాప్తీస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణనిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తీస్మము ప్రకటించుచు వచ్చెను.

**9. క్షమించుట వలన క్షమించబడుట:-**

**లూకా 6:38** క్షమించుడి, అప్పుడు మీరు క్షమించబడదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని చెప్పెను.

**10. మారుమనస్సు పొందిన యెడల క్షమించును:-**

**లూకా 17:3** మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము.

**11. ఏమి చేయుచున్నారో ఎరుగరు గనుక క్షమించును:-**

**లూకా 23:34** యేసు- తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి.

**12. ఆయన పేరట పాపములు క్షమించబడును:-**

**లూకా 24:47** యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది.

**13. ఎవరి పాపములు క్షమింతురో అవి క్షమింపబడును:-**

**యోహా 20:23** మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును; ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను.

**14. విశ్వాసము చేత పాప క్షమాపణ:-**

**అపో.కా 26:18** వారు చీకటిలో నుండి వెలుగులోనికి సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి, నా యందలి విశ్వాసము చేత పాపక్షమాపణను, పరిశుద్ధ పరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లువారి కన్నులు తెరుచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను.

**15. కృపామహదైశ్వర్యమునుబట్టి క్షమాపణ:-**

**ఎఫె 1:7** దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**16. కుమారుని యందు పాప క్షమాపణ:-**

**కొలస్సీ 1:14** ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది.

**17. పాపములు క్షమించబడితేనే మనము పవిత్రులము అవుతాము:-**

**1యోహా 1:9** మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

చేసిన తప్పును బట్టి శిక్ష ఉంటుంది. కొన్నింటికి నోటి మాట కొన్నింటికి బెత్తము దెబ్బ, కొన్నింటికి బెల్టు దెబ్బ, కొన్నింటికి యావజ్జీవ కారాగాకా శిక్ష. మరి కొన్నింటికి మరణ శిక్ష.

శిక్షింపబడవలసిన వ్యక్తికి ఆ శిక్ష నొప్పిని బట్టి భయము, బాధ ఉంటుంది. శిక్షా సమయంలో శిక్షించే వారికి దయ పుట్టాలనో లేక వేరెవరో ఆ శిక్ష నుంచి తప్పిస్తే బాగుండును అని కన్నీళ్లతో ఎదురు చూస్తూ ఉంటారు. చేతులెత్తి దండం పెట్టి శిక్షించే వాడిని నాది తప్పు నన్ను క్షమించండి అని ప్రాధేయపడుతుంటారు. శిక్షను భరించ లేనివాడు శిక్షించే వారి పాదాలు పట్టుకొని గోజాడుతుంటారు.

మనం చేసిన ఘోరమైన పాపములను బట్టి యుగయుగములు అగ్ని గంధకములతో మండే నిత్య నరకాగ్నిలో నశించాల్సిన మనలను మన కన్న తండ్రి తన అమూల్యమైన రక్తము చేత కొన్న తండ్రి పరలోకాన్ని విడిచి ఈ లోకానికి వచ్చి మన పాపములకై బల్యార్పణ అర్పించి మనకు క్షమాపణ దయ చేశాడు.

ఆయన పేరులోనే మనకు క్షమాపణ ఉంది. ఆయన చిందించిన రక్తంలోనే క్షమాపణ ఉంది . కేవలం ఆయన నామంలో వేడుకొనుట ద్వారా ఈ భయంకరమైన నరకాగ్ని నుండి తప్పించబడతాము. దీనినే రక్షణ అంటూ ఉన్నాం. ఇంత గొప్ప క్షమాపణను (రక్షణను) మనం నిర్లక్ష్యం చేస్తే ఎలా?